# ఎంపీ బండి సంజయ్
# మంచి న్యూరాలజిస్ట్‌కు చూపించుకో

- అమ్మడం కొనడం బీజేపీ విధానం
- ఉద్యోగ సంఘాల గురించి అడ్డగోలుగా మాట్లాడితే సహించం
- తెలంగాణ కోసం జీతాలు, జీవితాలు ఫణంగా పెట్టిన తెగువ గురించి తెలుసుకో
- నీ స్థాయి రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించే అంత పెద్దది కాదు
- భేషరతుగా టీఎన్జీఓస్ సంఘానికి క్షమాపణ చెప్పాలి
- టీఎన్జీఓస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షకార్యదర్శులు అమరనేని రామారావు
- బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా నల్లబ్యాడ్జీలతో నిరసన...విధులకు హాజరు



**శామ్, అక్టోబర్31(కెరటం ప్రతినిధి)**

ఉద్యోగ సంఘాల గురించి మతిభ్రమించి మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ గాంధీలోని మంచి న్యూరాలజిస్ట్‌కు చూపించుకోవాలని, అమ్మడం, కొనడం బీజేపీ విధానమని, ఉద్యోగుల పట్ల అనుచితంగా మాట్లాడితే సహించేదిలేదని, ఉద్యోగ సంఘాలు అమ్ముడుపోయాయన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలపై టీఎన్జీఓస్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ్ మండిపడ్డారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఉద్యోగ సంఘాలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ టీఎన్జీఓస్ యూనియన్ కేంద్ర సంఘం అధ్యక్ష కార్యదర్శులు మామిళ్ళ రాజేందర్, ప్రధాన కార్యదర్శి రాయకంటి ప్రతాప్ పిలుపు మేరకు కమర్షియల్ ట్యాక్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టీఎన్జీఓస్ భద్రాద్రి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనేని రామారావు నేతృత్వంలో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా నల్ల బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరైనారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో యూనిట్, ఫోరమ్‌ల అధ్యక్ష కార్యదర్శులు మహిళ విభాగం, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు పలువురు ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీఓస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షకార్యదర్శులు అమరనేని రామారావు మాట్లాడుతూ... ప్రతి వ్యవస్థకు ఒక విధానం ఉంటుంది అలాగే అమ్మడం కొనడం బీజేపీ పార్టీ విధానమని విమర్శించారు. బహుశా వారిలాగానే ఉద్యోగ సంఘాలు కూడా ఉంటాయని అనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కుల, మతాల, చిచ్చులు పెట్టడం విభజించి పాలించటం బీజేపీకి అలవాటని అన్నారు. ఉద్యోగుల ఆత్మగౌరవం దెబ్బతినేలా పదే పదే అవమానించడం సంజయ్ కి తగదని హెచ్చరించారు. నోరు పారేసున్న బండి సంజయ్ ఉద్యోగ సంఘాలకు క్షమాపణ చెప్పాల్సిందేనని అమరనేని రామారావు డిమాండ్ చేశారు. పార్టీలు, రాజకీయాలు వేరు, ఉద్యోగ సంఘాలు వేరన్న విషయం బండి సంజయ్ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మాకు ఎవరు ఎక్కువ, ఎవరు తక్కువ కాదనీ అంతా సమానమేనని అన్నారు. తెలంగాణ కోసం జీతాలు, జీవితాలు ఫణంగా పెట్టిన చరిత్ర, త్యాగం ఉద్యోగ సంఘాలదని తెలుసుకోవాలని సూచించారు. ఆ నాటి ఆమోస్ నుంచి నేటి రాజేందర్ వరకు 70 సంవత్సరాలు “తెలంగాణ” అనే పదాన్ని భుజాన మోసిన ఏకైక సంఘం తెలంగాణ ఎన్జీవోల సంఘం అని, చరిత్ర తెలియని హీనుడు బండి సంజయ్ చావు తప్పి కన్ను లొట్ట పోయినట్లు యంపి అయ్యి ఇవ్వాళ ఉద్యోగ సంఘాలను విమర్శిస్తున్నారన్నారు. వారి స్థాయి తమ రాష్ట్ర నాయకత్వాన్ని విమర్శించే అంత పెద్దది కాదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ కోసం జీతాలు, జీవితాలు ఫణంగా పెట్టి సకల జనుల సమ్మె చేసి, సంసద్ యాత్రలు చేసి సడక్ బందులు నిర్వహించి స్వరాష్ట్రాన్ని సాధించుకోవడంలో తమ తెగువని గురించి తెలుసుకో అని హితవు పలికారు. చరిత్ర తెలియకపోతే నాంపల్లి టీఎన్జీఓస్ భవన్‌కు వస్తే తెలంగాణ యన్‌జీఓల సంఘం 7 దశాబ్దాల చరిత్ర వివరిస్తామన్నారు. ఇప్పటికైనా బండి సంజయ్ క్షమాపణ చెప్పకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాల తడాఖ ఏంటో బండి సంజయ్‌కి, బీజేపీకి రుచి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ అనుబంధ కమర్షియల్ ట్యాక్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వంగర సీతారాములు, సెక్రెటరీ జోగా సాయి వివేక్, టీఎన్జీఓస్ డీఎం అండ్ హెచ్‌వో ఆఫీసు ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## భారత్ జూడో యాత్రలో పాల్గొన్న జిల్లా నాయకులు

**శామ్, అక్టోబర్31(కెరటం ప్రతినిధి)**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నుంచి శంషాబాద్ వరకు దేశ సమైక్యతను కాపాడటం కోసమే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జూడో పాదయాత్రలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్, ములకలపల్లి జడ్పిటిసి సున్నం నాగమణి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, జిల్లా ఓబిసి అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, దమ్మపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, అన్నపురెడ్డిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వనమా గాంధీ, ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తాండ్ర ప్రభాకర్ రావు, పాలకుర్తి సుమిత్, వెలివెల శీను, ఎండీ జానీ, ఇనపనూరు జమలయ్య, అహ్మదు, ధారా రామయ్య, ఇనుగంటి ప్రసాద్, అహ్మద్ ,వేముల కోటేశ్వరరావు, కుంజా వెంకట్, పామర్తి కృష్ణారావు, గుంటూరు ముత్తయ్య, గుర్రం కృష్ణమూర్తి, చీకటి కన్నయ్య, కొనకల్ల గాంధీ, న రదలు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## డి.వై.ఎఫ్.ఐ. ఉమెన్ హెల్త్ మీటింగ్లో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కావ్య చంద్ యలమూడి

**ఖమ్మం, అక్టోబర్31(కెరటం ప్రతినిధి)**

ఖమ్మం నగరంలో సోమవారం పులిపాటి కాంప్లెక్స్‌పై అంతస్తులు డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న ఉమెన్ హెల్త్ మీటింగ్ కు కావ్య హాస్పిటల్స్ అధినేత్రి డా.కావ్యచంద్ యలమూడి హాజరై ప్రసంగించారు. స్టూడెంట్స్‌కి ఉమెన్ హెల్త్ గురుంచి, సమస్యలు, టీస్కోవాల్సిన జాగ్రత్తలు గురుంచి తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బషీర్, కావ్య హాస్పిటల్స్ చైర్మన్ రవీందర్ యలమూడి, ప్రసూన పారుపల్లి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసారు.

